హైదరాబాద్ వార్త

పల్లె బాటకు సమయమాయె..

దసరా హాలిడేస్ సందడి
రైళ్లు బస్సులు కిటకిట
సొంతూళ్లకు వెళ్లుతున్న నగర ప్రజలు

తార్నాక, అక్టోబర్ 16 ప్రభాతవార్త: దసరా పండుడ సందడి అప్పుడే మొదలైంది. పండుగ సెలవులు ప్రారంభం అయ్యాయి. సూళ్లకు ఈ నెల 25 వరకు సెలవులు, జూనియర్ కాలేజీలకు అక్టోబర్ 19 నుంచి 25 వరకు సెలవును ప్రకటించడంతో ప్రజలు సొంతూళ్లకు వెళ్లుతున్నారు. మరో వైపు పొరుగు రాష్ట్రం ఏపిలో కూడా ప్రభుత్వం పండుగ సెలవులను ప్రకటించింది. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ దసరా సందడి మొద లైంది. పిల్లలంతా సెలవుల మూడ్‌లోకి మారిపోయారు. శనివారం నుంచే బస్టాండులు, రైల్వే స్టేషన్లలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులతో కిటకిట లాడుతున్నాయి. సెలవుల్లో బందువులు, సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య పెరిగింది. ఉప్పల్, ఎల్‌బినగర్, తార్నాక, కుకట్‌పల్లి ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సొంతూళ్లకు వెళ్లుతున్నారు. ఈ ప్రాంతంలో బస్సుల రద్దీ కనిపిస్తోంది. హైదరాబాద్, వరంగల్, నల్గొండ, మెదక్, కరీంనగర్, మహబూబ్‌నగర్ ఇతర తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ప్రజలు పం డుగకు వెళ్లుతున్నారు. మరో వైపు విజయవాడ, విశాఖ, గుంటూరు సహా అన్ని ప్రధాన నగరాల్లో వాహనాల రాకపోకలు ఒక్కసారిగా పెరిగాయి. మరో వైపు హాస్టల్స్‌లో ఉంటున్న విధ్యార్థులు తమ తమ లగేజీలతో సొంతూళ్లకు బయలుదేరారు. దసరా పండుగ రద్దీ కారణంగా రైళ్లు, బస్సులు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. అడ్వాన్స్ బుకింగ్ జోరందుకున్నాయి. కొన్ని రూట్లలో రైళ్ల రిజర్వేషన్లు దొరకడంలేదు. దీంతో ప్రైవేటు బస్సుల్లో అధిక ధరలు పెట్టిఅయినా సరే వెళ్లు తున్నారు. కొందరు తమ స్వంత వాహనాలల్లో బయలు దేరి వెళ్లుతున్నారు. నగర ప్రజలకు పెద్ద ఊరట ఏమిటంటే దసరా, బతుకమ్మ పండుగల కోసం నడిపే ప్రత్యేక బస్సుల టికెట్ల రేట్లను ఆర్టీసీ పెంచలేదు. మరో వైపు ఈ సారి భారీగానే స్పెషల్ సర్వీసులను నడుపుతుంది.

బ్యాగుల దుకాణంలో అగ్ని ప్రమాదం

లక్షల రూపాయల ఆస్తి నష్టం

మంటలకు పూర్తిగా దగ్ధమైన స్కై బ్యాగ్స్ దుకాణ సముదాయం

వనస్థలిపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త: బ్యాగుల దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగి బ్యాగులతో పాటు ఆస్తి నష్టం జరిగింది. సోమవారం తెల్లవారుజామున వనస్థలిపురంలో రెడ్‌ట్యాంకు వద్ద ఉన్న స్కై బ్యాగుల దుకాణంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వనస్థలిపురంలోని రెడ్‌ట్యాంకు చౌరస్తాలో ఉన్న స్కై బ్యాగుల దుకాణం ఆదివారం రాత్రి యథావిధిగా రాత్రి 9 గంటల తర్వాత మూసి వెళ్లిపోయారు. సోమవారం తెల్లవారు జామున దుకాణంలో నుంచి పొగలు రావడంతో గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దుకాణం లోపలివైపు మంటలు వ్యాపించాయి. పోలీసులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపకశాఖ ఫైర్ ఇంజన్ సహాయంతో దుకాణం షెటర్లు పగలగొట్టి మంటలను అదుపులోకి తెచ్చారు. పక్కనే మరిన్ని వ్యాపార సముదాయాలు ఉండటంతో వాటికి పాకకుండా మంటలను అదుపు చేశారు. దుకాణంలో బ్యాగులతో పాటు లక్షల రూపాయల విలువచేసే సామాగ్రి అగ్నికి ఆహుతైందని యజమాని తెలిపారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన ఎటువంటి కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమెదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

కూకట్‌పల్లిలో 26లక్షల నగదు పట్టివేత

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 16, ప్రభాతవార్త: కెపిహెచ్‌బి కాలనీలో వాహనాలను తనిఖీ చేస్తుండగా 26లక్షల 25వేల రూపాయల నగదును కెపిహెచ్‌బి పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్‌బి కాలనీ వద్ద గల రమ్యగ్రౌండ్‌లో సోమవారం సాయంత్రం 4గంటల సమయంలో పోలీసులు వాహనాలను తనికీ చేస్తుండగా టిఎస్ 08 యుఏ 8460 మహీంద్రా ఆటోలో దాదాపు 26 లక్షల 25వేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగదును తరలిస్తున్న గోకుల్ ఫ్లాట్స్ వెంకటరమణ కాలనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగి రామకృష్ణ (24) అదే కాలనీకి చెందిన మరో ప్రైవేట్ ఉద్యోగి మంగతరావు సతీష్ (35)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసును కెపిహెచ్‌భి కాలనీ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తనిఖీల్లో కోట్లకొద్ది డబ్బు

సరైన పత్రాలు చూపించలేక ఇబ్బందులు

హైదరాబాద్, 16,ప్రభాతవార్త: డబ్బు, పంపిణీ హైదరాబాద్, జిల్లాల పరిధిలో ఏర్పాటు చేశారు. తనిఖీలు భారీ మొత్తంలో డబ్బు దొరికిపోతున్నారు. అయితే సంబంధించిన వ్యక్తులెవరూ అది ఎలా వచ్చిందన్న అకోట్ బంధ ఎన్నికల్లో నియంత్రించేందుకు రంగారెడ్డి, మేడ్చల్ ప్రత్యేక బృందాలను ఇవిరోజుకో ప్రాంతంలో నిర్వహిస్తుండటంతో తీసుకెళ్తున్న వ్యక్తులు ఈ డబ్బుకు ముందుకు వచ్చి వివరాలేవి సమర్పించడం లేదు. దీంతో ఈసొమ్ము ఐటీ అధికారుల ఆధీనంలోనే ఉంటుంది.. అన్ని ఉదంతాల్లోనూ ఎన్నికల్లో పంచడానికి తీసుకువెళ్లకపోయినా డబ్బుకు సంబంధించిన లెక్కలు చెప్పలేకపోవడం వల్లనే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత ఎన్నికల్లో కూడా ఇలాగే డబ్బు దొరికిన సందర్భాల్లో లెక్కలు చెప్పకుండా కొందరకు వదలుకున్నారు. అప్పట్లో రూ.కోట్లలో డబ్బు అధికారులకు దొరికింది.

నగర శివారులల్లో పెద్దఎత్తున స్తిరాస్తి వ్యాపారాలు జరుగుతున్న విషయం తెలిసిందే. లావాదేవీలన్నీ నగదు రూపంలో సాగుతుంటాయి,. ఇళ్ల స్థలాలు, భూములు ఇతర ఆస్తులు కొనుగోలు చేసినవారు ఎక్కువగా నగదు రూపంలోనే స్థలాలు చెల్లిస్తుంటారు. అంటే ఎక్కువ మొత్తంలో లెక్కల్లోకి రాదు.. ఒకరకంగా నల్లధనం కిందే లెక్కగడతారు. ఉదాహరణకు శివారులో ఎకరం భూమి రిజిస్ట్రేషన్ విలువ 4లక్షలు ఉందనుకుంటే అదే భూమి విలువ రూ.60లక్షల వరకు ఉంటుంది. ఈభూమికి సంబంధించిన క్రయ విక్రయాలు జరిగినప్పుడు కొనుగోలుదారుడు రూ.60లక్షలు చెల్లించినా రిజిస్ట్రేషన్ విలువ రూ.3లక్షలు ఉంటే అంతమొత్తమే అధికారికంగా లెక్కల్లోకి వస్తుంది. మిగిలిన మొత్తం నగదుగా ఇస్తారు. వీటికి లెక్క ఉండదు. ఇవవేళ అధికారులకు లెక్కలు చెప్పాలంటే ఆమొత్తం తనకు ఎక్కడి నుంచి వచ్చింది. ఏబ్యాంకు ఖాతా నుంచి తీసుకున్నారు.? ఆఏడాది ఆదాయపు పన్ను చెల్లించారా లేదా అన్న వివరాలు చూపాలి. ఇవన్నీ కష్టమైనందున కొందరు ఈసొమ్మను వదిలేసుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. గత ఎన్నికలల్లోనూ వివిధ సందర్భాల్లో దొరికన డబ్బును పలుమార్లు తిరిగి తీసుకువెళ్లలేదు. ఇప్పుడు కూడా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో దొరికిన సొమ్ము ఇంతవరకు లెక్కలు చెప్పి ఆడబ్బు తిరిగి తీసుకువెళ్లనట్లు తెలుస్తుంది. అయితే ఎన్నికల కోసం కూడా పెద్దఎత్తున తరలించేందుకు అవకాశం ఉన్న నేపథ్యంలో గట్టిగా నిఘా అవసరమనినే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఈనేపథ్యంలో వాహనాలు తనిఖీలు మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు.

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిపై ఉత్కంఠ

అజారుద్దీన్, విష్ణువర్ధన్ మధ్యే పోటీ

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన మొదటి జాబితాలో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు లేకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, మరో రెండుసార్లు ఓటమి పాలైన జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు దివంగత పి.జనార్ధన్‌రెడ్డి తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి ఈ సారి కూడా తానే అభ్యర్థినని జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం కూడా ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా ఇండియన్ మాజీ కెప్టెన్, టిపిసిసి ఉపాధ్యక్షులు మహమ్మద్ అజారుద్దీన్ జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు స్వయంగా ప్రకటించడంతో పాటు నియోజకవర్గంలో పలుమార్లు పర్యటనలు కూడా చేశారు. ప్రచార సమయంలో విష్ణువర్ధన్‌రెడ్డి వర్గీయులు అజారుద్దీన్ పర్యటనను అడ్డుకున్న సంఘటన కూడా జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో దాడీ సంఘటన తరువాత అజారుద్దీన్ ఏమాత్రం వెనుకడుగు వేయకుండా దూసుకుపోతున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో మంచి పట్టున్న ప్రముఖ సంఘ సేవకులు టీ హోప్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డిని అజారుద్దీన్ ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడం జరిగింది. హాట్రిక్ విజయం కోసం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌ను ఢీ కొట్టాలంటే సరైనా అభ్యర్థి ఎన్నికల బరిలో నిలబెట్టాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలిసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములలో మైనార్టీలు కీలక పాత్ర వహిస్తున్నాయి. 2018 ఎన్నికల కంటే ఈ సారి మైనార్టీ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. మైనార్టీ ఓట్లతోనే 2014టిడిపి, 2018లో బిఆర్ఎస్ కాంగ్రెస్‌పై విజయం సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి. ఈసారి మైనార్టీ ఓట్లతో ఎలాగైనా గెలవాలని ఆ పార్టీ పన్నిన వ్యూహంగా కనిపిస్తుంది. ఈ తరుణంలో అధిష్టానం ప్రోత్సాహంతోనే అజారుద్దీన్‌ను జూబ్లీహిల్స్ ఎన్నికల బరిలోకి వచ్చారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పొరుగునే ఉన్న ఖైరతాబాద్‌లో పి.జనార్ధన్‌రెడ్డి తనయురాలు విజయారెడ్డి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తూ ప్రచారంలో దూసుకుపోతు న్నారు. ఒకవేళ ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం విజయారెడ్డి ఎంపిక చేయాల్సి వస్తే, ఆమె సోదరుడైన విష్ణువర్ధన్‌రెడ్డికి జూబ్లీహిల్స్‌లో అవకాశం కల్పించకపోవచ్చు అనే ప్రచారం ఉంది. ముందస్తు వ్యూహంలో భాగంగా అజారుద్దీన్‌కు, జూబ్లీహిల్స్ ఎన్నికల బరిలో పోటీ చేసే అవకాశం కల్పించే దిశగా ఆపార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ జూబ్లీహిల్స్‌లో పి.విష్ణు వర్ధన్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే పొరగునే ఉన్న ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఆ పార్టీ ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి రోహిన్‌రెడ్డికి పోటీ చేసే అవకాశం కల్పించే దిశగా అధిష్టానం యోచిస్తున్నట్లు సమాచారం.

మార్పులు చేర్పులతో అభ్యర్థుల లిస్ట్ సిద్ధం చేసిన ఎంఐఎం

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త : రాజకీయ పార్టీలన్నీ తన మేనిఫెస్టోతో పాటు అభ్యర్థులను కూడా ప్రకటించేస్తున్నాయి. ఎంఐఎం మాత్రమే అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. రెండు చోట్ల అభ్యర్థులను మార్పులు చేర్పులు చేస్తూ లిస్ట్ సిద్ధం చేసినట్లు ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) పార్టీ వర్గాలు చెప్తున్నాయి. చార్మినార్‌తో పాటు యాకుత్‌పురలో అభ్యర్థులను మార్చే యోచనలో ఉన్నట్టు విశ్వాసనీయ సమాచారం.మజ్లీస్ సీనియర్ కార్యకర్తలతోపాటు ప్రస్తుతం సిట్టింగ్ కార్పొరేటర్లు చాలా మంది ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఇప్పటికే పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ అభ్యర్థిగా ఎవరికి పట్టం కడతారు అనేది కార్యకర్తల్లో మరింత ఉత్కంఠను కలిగిస్తోంది. మరోవైపు ఈసారి అన్ని వర్గాలకి చెందిన మహిళలతో పాటు హిందువులకు కూడా అవకాశం కల్పిస్తున్నారని తెలుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థులను ప్రకటించి..ప్రచారంలో దూసుకుపోతున్నాయి. కానీ, ఎంఐఎం ఈ విషయంలో చాలా వెనుకబడి ఉంది. ఇంకా అభ్యర్థుల లిస్ట్ తయారీ చేయడం వద్దే ఉండిపోయింది. దాంతో ఈ లిస్ట్ ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు ప్రచారం మొదలు పెట్టాలో అని అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. సాధారణంగా ఎంఐఎం పార్టీ అభ్యర్థులకు కన్ఫర్మేషన్ అనేది నేరుగా వారికే చెప్పేస్తారు. బహిరంగంగా చెప్పే పరిస్థితి ఉండదు.

ఎంఐఎం పార్టీలో అలకలు, ఆందోళనలు, బుజ్జగింపులు ఏమీ ఉండవు. ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఓవైసీ బ్రదర్స్ తీసుకుంటారు. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించి రంగంలోకి దింపాయి. ఈసారి పలు నియోజకవర్గాల్లో ఎంఐఎం వర్సెస్ కాంగ్రెస్.. ఎంఐఎం వర్సెస్ బిజెపి ఊహించని విధంగా పోటీ ఉంటుంది. కొన్ని చోట్ల పాతబస్తీపై అవగాహన లేని అభ్యర్థులకి టికెట్లు ఇవ్వడంతో ఈసారి ప్రచారం కూడా ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చని స్థానికులు చెబుతున్నారు. నాంపల్లి, చార్మినార్‌లో ప్రచారంతో పాటు ఓటింగ్ కూడా పోటాపోటీగా ఉండబోతుంది. ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నుంచి గత ఎన్నికల్లో పార్టీ నుంచి విభేదించి కాంగ్రెస్ పార్టీలో వెళ్లిన వ్యక్తులు కూడా తిరిగి మజ్లీస్ పార్టీలోకి వచ్చేయడంతో ఇతర పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా వస్తుందో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు చూపు ఎంఐఎం వైపే ఉంది. ఎంత మంది అభ్యర్థులను రంగంలోకి దింపి పోటీ చేయిస్తారో అనే దానిపై పలు పార్టీలు ఎంఐఎం వైపు చూస్తున్న పరిస్థితి నెలకొంది. రేపో మాపో అధికారికంగా ఓవైసీ బ్రదర్స్ అభ్యర్థుల పేర్లు ప్రకటించనున్నారు.

బాల్య వివాహాలపై రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

కోవ్వోత్తులతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థినిలు

సైఫాబాద్, అక్టోబరు 16 ప్రభాతవార్త: బాల్య వివాహాలను అరికడతామని, బాల్య వివాహాల చట్టాన్ని పటిష్టంగా అమలు పరుస్తామని అన్ని రాజకీయ పార్టీలు తమ, తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనాలని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేశారు. 18 ఏళ్ళలోపు అమ్మాయిని, 21 ఏళ్ళలోపు అబ్బాయిని పెళ్లి చేసుకోవడం చట్టవిరుద్ధమన్నారు. హైదరాబాద్ నగరాన్ని బాల్య వివాహాల రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెయిన్‌బో ఫౌండేషన్ ఛైర్మన్ జె.అనురాధ, ఎం.వి.ఫౌండేషన్ డైరెక్టర్ ఆర్.వెంకట్‌రెడ్డి, జనని ఫౌండేషన్ అధ్యక్షుడు రాచబండ మల్లేష్, అశ్రిత సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నాగరాజ, సామాజిక కార్యకర్త ఎం.ఆంజనేయులు తదితరులు మాట్లాడుతూ తమ సంస్థలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ నగరంలోని 150 వార్డులలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి నేటి వరకు అంగన్‌వాడీ వర్కర్స్‌తో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వారు ఖబర్దార్ !, బాల్య వివాహాల చట్టరిత్యా నేరం అనే వాల్‌పోస్టర్లును ఆవిష్కరించారు. అలాగే వారితో పాటు బాలికలు కోవ్వోత్తులు వెలిగించి ప్రదర్శన నిర్వహించారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు వద్దని ఆ డబ్బులతో ఉన్నత విద్యను అందించాలని, ఉన్నత విద్యతో అమ్మాయిలు వారి కాళ్ళమీద నిలబడేంతవరకు పెళ్ళిళ్ళు చేయరాదని సూచించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నేటి నుంచి ఫిబ్రవరి వరకు నగరంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది: మంత్రి తలసాని

సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట అక్టోబరు 16,ప్రభాతవార్త : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు తోడు తాజాగా బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను చూసి ప్రతి పక్ష పార్టీలకు దిమ్మతిరిగి పోయిందని మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్డు లోని జల విహార్‌లో మంత్రి అధ్యక్షతన సనత్‌నగర్ నియోజకవర్గం స్థాయి బీఆర్ఎస్ పార్టీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణా ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఎకరాకు సాగునీరు. 24గంటల విద్యుత్ సరఫరాను తెలంగాణా ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తామని ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాలలో ఏం చేసారో చెప్పాలని డిమాండ్ చేసారు. తాము ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల గురించి మాట్లాడుతామని, ఎన్నికల అనంతరం అభివృద్ధి, ప్రజా సమస్యల పైనే దృష్టి సారిస్తామని మంత్రి తెలియజేసారు. ఈ సమావేశంలో కార్పోరేటర్లు టి.మహేశ్వరి,కుర్మ హేమలత, కొలను లక్ష్మి,మాజీ కార్పోరేటర్లు, నామన శేషుకుమారి, ఆకుల రూపా, ఉప్పల తరుణి నాయి గుర్రం పవన్ కుమార్ గౌడ్, హన్మంతరావు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

కేంద్రమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి

కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతిని సత్కరిస్తున్న నాయకులు

చిక్కడపల్లి, అక్టోబరు 16 ప్రభాతవార్త: రాష్ట్రంలో రాబోయే బిజెపి ప్రభుత్వ మేనని కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నేత డిఎస్.రెడ్డి నేతృత్వంలో కేంద్ర మంత్రిని కలిశారు. నియోజకవర్గంలో బిజెపి బలోపేతం చేయడంతో పాటు, పార్టీ గెలుపుకోసం చేస్తున్న కృషిని కేంద్రమంత్రికి వివరించారు. పార్టీ అధిష్టానం సూచనలు, సలహాలతో ముందుకు వెడుతున్నామని, బిజెపి గెలుపే లక్ష్యంగా బూత్‌స్థాయి నుంచి అంకితభావతో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీపద్మజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సెలూన్ యజమాని దారుణ హత్య

మూసాపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త: హర్ష లుక్స్ సెలూన్ యజమాని అశోక్‌ను అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లికి చెందిన అశోక్ (40) పాపారాయుడు నగర్ చౌరస్తాలోని వైష్ణవి నగర్‌లో హర్ష సెలూన్‌ని నిర్వహిస్తున్నాడు. రోజు మదిరిగానే ఆదివారం మధ్యాహ్నం అశోక్ లంచ్ చేసి సెలూన్‌కు వెళ్ళాడు. ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తుంది. షాప్ దగ్గరకు వెళ్ళి చూడగా షెటర్ క్లోజ్ చేసి ఉంది, కానీ అశోక్ బైక్ అక్కడే ఉన్నట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు షట్టర్ ఓపెన్ చేసి చూసే సరికే అశోక్ రక్తపు మడుగులో ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమచారం అందజేశారని తెలిపారు. సెలూన్ యజమాని అశోక్ భార్య నీరజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టామని తెలిపారు. కాగా అదే దూకాణంలో కత్తిపోట్లకు గురైన అతని మృతదేహాన్ని ఆదివారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడిని ఎవరూ చంపారు ? ఎందుకు చంపారు ? అనే వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని సిఐ సురేందర్‌గౌడ్ పరిశీలించారు.

గండిపేట మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన 9మంది అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమలైకు పాదయాత్రగా బయలు దేరి వెళ్తూ, దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు

యోగాతోనే ఆరోగ్యకర జీవనం సాధ్యం

పతంజలి యోగ పీఠ్ జాతీయ అధ్యక్షులు పూజ్య డాక్టర్ పరమార్థదేవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త : యోగాతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని పతంజలి యోగ పీఠ్ జాతీయ అధ్యక్షులు పూజ్య డాక్టర్ పరమార్థదేవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని తారానగర్ విద్యానికేతన్ స్కూల్‌లో పతంజలి యోగ సమతి,భారత్ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఇంటిగ్రేటేడ్ యోగా శిబిరాన్ని నిర్వహించారు. పతంజలి యోగ పీఠ్ జాతీయ అధ్యక్షులు పూజ్య డాక్టర్ పరమార్థ దేవ్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ శిబిరంలో శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన యోగ ప్రియులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శిబిరార్థులతో వ్యాయామ,ఆసన,ప్రాణాయామాలు చేయించిన స్వామిజీ పలు ఆరోగ్య నియమాలను సూచించారు.రోగ రహిత జీవన విధానం యోగాతోనే సాధ్యమని ఆయన అన్నారు. రోజువారీ జీవితంలో ఆహార,జల,నిద్రా నియమాలు విధిగా పాటించాలన్నారు. భారతీయ జీవన విధానం,రిషి పరంపర విశ్వ వ్యాప్త ప్రాచురం పొందటం శుభసూచికమన్నారు. ఈ కార్యక్రమంలో స్వాభిమాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదర్‌జీ, సంఘటన మంత్రి నందనం కృపాకర్, ఉపాధ్యక్షులు శివకుమార్, పతంజలియోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు శివుడు,హైదరాబాద్ వెస్ట్ అధ్యక్షులు విఠల్,యోగ ప్రచారకులు ఆశోక్‌ఆర్య, రామముని,నూనె సురేందర్,యువ భారత్ అధ్యక్షులు పుట్ట వినయ కుమార్ గౌడ్,పతంజలి యోగ సమితి ప్రతినిధులు ధీరజ్ సింగ్, తరిగొప్పుల స్వేత,జగన్నాథం,వెంకటేశ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు బందోబస్తు

చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

చార్మినార్, అక్టోబరు 16 ప్రభాతవార్త : శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా చార్మినార్ డివిజన్ పరిధిలో గట్టి బందో బస్తును ఏర్పాటు చేశామని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.కోకాకితట్టి పాల్కెగార్డెన్‌లో మండపాల నిర్వాహకులతో కలిసి నిర్వహిం చిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎసిపి రుద్రభాస్కర్ మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు చాలా జాగ్రత్తగా ఉండాలని,దుర్గామాత మండపాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు.సమావేశంలో చార్మినార్ సిఐ చంద్రశేఖర్,హుస్సేనీఆలం సిఐ సురేందర్,కామాటిపుర సిఐ కమల్‌కుమార్,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

రూ.32.లక్షల 65వేలను పట్టుకున్న నార్సింగి పోలీసులు

నార్సింగి, అక్టోబర్ 16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అ

మొదటిరోజు దేవి నవరాత్రి పూజల్లో పాల్గొన్న గొట్టిముక్కల పాండురంగారావు, వెస్ట్ మారేడ్‌పల్లి 2 బిహెచ్‌కె కాలనీలో దసరా శరన్నవరాత్రి అమ్మవారి వేడుకల్లో పూజలు చేస్తున్న మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పాండురంగ నాయక్ దంపతులు,

ఘనంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

మూసాపేట.. ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన ఉన్నప్పుడే ప్రశాంతత ఉంటుందని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రామాలయం దేవాలయం దగ్గర నిర్వహించిన మొదటి రోజు దుర్గమాత పూజల్లో గొట్టిముక్కల పాండురంగారావు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు గొట్టిముక్కల పాండురంగారావును ఘనంగా శాలువాతో సన్మానించారు. యూత్ సభ్యులు, మండప నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సేవాభయ సేవా సంఘ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు

సంజీవరెడ్డి నగర్.. ఎస్సార్‌నగర్ సేవాభయ సేవా సంఘ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 27వ శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు బాలా త్రిపురసుందరి అమ్మవారి అలంకరణలో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో

అమ్మవారికి పూజలు చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ లింగ్విస్టిక్‌మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌సింగ్

తెలంగాణ రాష్ట్ర అదనపు రవాణా శాఖ కమీషనర్ జె.పాండురంగ నాయక్ దంపతులు, జిహెచ్‌ఎంసి ఈఈటి మోహన్ సింగ్, గణేష్‌తో పాటు నిర్వాహకులు దిశా కమిటీ సభ్యులు పి.చరణ్‌సింగ్, రాజేష్ జాదవ్, వి.రాజ్‌కుమార్, ఓంప్రకాష్, రాజ్ కుమార్ జాదవ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అప్జల్‌గంజ్.. దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిన్న బజార్ కబూతర్‌ఖానా సమీపంలోని బాలభక్తవీర్ హన్‌మాన్ మందిరం అవరణలో ఉన్న అమ్మవారికి పూజలు చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీ మోహన్‌సింగ్, పాతనగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాలలో నిర్వాహకులు ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో మాతా జాగరణలు, భజనలతో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు గాను ప్రణాళికలు చేస్తున్నారు. బేగంబజార్, గౌలిగూడ, గోషామహల్, చాక్నవాడి ప్రాంతాలలో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పురానాపూల్ స్వామివివేకనందనగర్ కనకదుర్గ దేవాలయంలో ఉదయం, రాత్రి వేళ్లలో ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ అమ్మవారికి కుంకుమార్చన పూజలను చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణి చేస్తున్నారు. గోషామహల్ నియోజకవర్గంలోని ఆలయాలలో కూడా దసర శరన్న నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలమధ్య జరుగుతున్నాయి.

సేవారత్న నేషనల్ అవార్డు

అవార్డును అందుకుంటున్న తేరుపల్లి సునంద

మెహిదీపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త : బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి గాను సేవారత్న నేషనల్ అవార్డులను ప్రకటించింది. దీంతో కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌కు చెందిన మజ్లిస్ పార్టీ ప్రశాంత్‌నగర్ ఏరియా అధ్యక్షురాలు తేరుపల్లి సునంద అవార్డును అందుకున్నారు. న్యూ ఢిల్లీలో జరిగిన ఆల్‌ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సా హిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యు.సుబ్రమ నియన్ చేతులమీదుగా ఆమె ఈ అవార్డును అందు కున్నారు. ఈ సందర్భంగా తేరుపల్లి సునంద మాట్లాడుతూ.. సేవారత్న నేషనల్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తుండడం తోనే ఈ అవార్డు వరించిందన్నారు.

కంటోన్మెంట్‌లో మాదిగలకు అన్యాయం : ఇటుక శ్రీ కిషన్ మాదిగ

అడ్డగుట్ట, అక్టోబర్ 16 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపీల నుంచి మాదిగలకు టికెట్లు కెటాయించక పోవడం అన్యాయమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ తెలిపారు. సోమవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ ఉపకులాల్లో మాదిగల జనాభా అత్యధికంగా ఉందన్నారు. అదే విధంగా కంటోన్మెంట్‌లో 60 వేల మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, మంద మధుకర్ మాదిగ, బ్యాగరి నర్సింహ్మ, మాదిగ సి.హెచ్.అంజమ్మ మాదిగ పాల్గొన్నారు.

6 గ్యారంటీల పథకాల ప్రచారం ముమ్మరం

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బంజారాహిల్స్ లోని గౌరీ శంకర్ కాలనీ రోడ్ నెంబర్ 11లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పోరేటర్ పి.విజయ రెడ్డి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా విజయరెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసిన 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఖైరతాబాద్‌లో ఆరు హామీల కార్యక్రమాల కోసం ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారాన్ని ముమ్మరం చేశారని, ఆరు హామీల గ్యారంటీని ప్రజలకు, సమాజానికి చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఉద్యమ నేత ఆర్వీమహేందర్‌కుమార్

గోషామహల్, అక్టోబర్ 16ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ మంత్రి కెటిఆర్‌ను ఉద్యమ నేత, గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ కలిశారు. తాను 2001 నుంచి ముఖ్యమం త్రి కెసిఆర్‌ననుమ్ముకున్నట్లు తెలిపినట్లు చెప్పారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆర్వీ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి

వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పాఈర్ట ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్‌నగర్ బస్తీ నుండి ప్రారంభమైన ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 64వ రోజు పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. గడప గడపకు తిరుగతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలో బిజెపి పార్టీకి ఆదరణ పెరిగిందని, ఈ ఎన్నికల్లో కారు పార్టీని బోల్తా కొట్టించి కమల వికసిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, ఉదయ్, కంచి మహేందర్, రామ్మోహన్, ప్రమోద్, బానేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రేవప్ప, నరేష్, బ్రహ్మం, గోపాల్, నాగేష్, తులసి, కార్తిక్, సాయి, అర్జున్, అస్లాం చింటూ, శ్రీను, బి.శ్రీను, అర్వింద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

వనిత మహిళా డిగ్రీకళాశాలలో బతుకమ్మ సంబరాలను ప్రారంభిస్తున్న కళాశాల చైర్మెన్ డాక్టర్.కె.నరేశ్, డైరెక్టర్ కె.లావణ్య నరేశ్, ఫంక్షనల్ డీన్ మౌనిక, ప్రిన్సిపల్ ఆర్.రాజయ్య

కుత్బుల్లాపూర్, అక్టోబరు 16 ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెట్టింది పేరుగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని వనిత మహిళా డిగ్రీ కళాశాల చైర్మెన్ డాక్టర్.కె. నరేశ్ అన్నారు. చింతల్ డివిజన్ శ్రీసాయి కాలనీలో గల వనిత మహిళా డిగ్రీకశాశాల విద్యార్థులు ఆర్.రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో కశాశాల డైరెక్టర్లు కె.లావణ్య నరేశ్, ఫంక్షనల్‌డీన్ మౌనికతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. నరేశ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డప్పటినుండి బతుకమ్మ పండుగ ప్రాధాన్యత ప్రపంచానికి తెలిసినా అనాధిగా బతుకమ్మ వేడుకలు తరతరాల నుండి తెలంగాణ జీవనవిధానంలో మమేకమైందన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు నిర్వహించిన పాటలతో కళాశాల ప్రాంగణం కేరింతలతో మారుమ్రోగింది.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

మమ్మాద్ ఫిరోజ్‌ఖాన్

మెహిదీపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆపార్టీ నాంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మమ్మాద్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెబుతూ 9 సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగించారని ఆరోపించారు. తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమావ్యక్తం చేశారు. నాంపల్లి నియోజకవర్గం బోజగుట్ట శివాజీనగర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రవి, నర్సింహులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌ఖాన్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల కు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీపై తెలంగాణ ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. శివాజీనగర్ నుంచి 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెహిదీపట్నం డివిజన్ అధ్యక్షులు మహేష్, డివిజన్ ఇన్‌చార్జ్ బాబాగౌడ్, వెంకటేషం, జాన్‌కెనడీలు ఉన్నారు.

రాజేంద్రనగర్‌లో కాషాయ జెండా ఎగురేస్తాం

కర్నాటక బిజెపి ఎమ్మెల్యే రాంమూర్తి

రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన కర్నాటక రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యే రాంమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

నార్సింగి, అక్టోబర్ 16 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఈ అసెంబ్లీ ఎన్నికలలో కాషాయం జెండాను ఎగురవేసి తీరుతామని కర్నాటక బిజెపి ఎమ్మెల్యే రాంమూర్తి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన రాంమూర్తి మణికొండ మున్సిపల్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అనితాదేవి ఇంట్లో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను మణికొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, అధ్యక్షులు బీరప్ప, కౌన్సిలర్లు శ్వేత, వందన, శ్రీకాంత్ స్వామి, కో ఆప్షన్ సభ్యులు సిద్దప్ప, లక్ష్మీ, సీనియర్ నేతలు రాఘవరెడ్డి, ఇందిరా, శివకుమార్, నర్సయ్య, రవికాంత్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మోడీ అమలు చేస్తున్న సంక్షమాభివృద్ధి పతకాలు గడప గడపకు తీసుకెళితే ప్రజలంతా బీజేపీకి ఓట్లేసి తీరుతారన్నారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోతే మనం వెనుకబడిపోతామన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి: బిఎల్ఆర్

ఇంటింటికి బీఆర్ఎస్ కరపత్రాలను పంపిణీ చేస్తున్న అభ్యర్థి బిఎల్ఆర్

నాచారం, అక్టోబర్ 16 ప్రభాతవార్త: బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొ న్నారు. నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటింటి బీఆర్ఎస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి లక్ష్మారెడ్డి పాల్గొని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారంలో ముందుకెళ్లారు. బీఎల్ఆర్ రాఘవేంద్రనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పోచమ్మ టెంపుల్ ఫేస్ టూ కాలనీవాసులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా వారికి బిఎల్ఆర్ కృతజ్ఞులు చెప్పారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తాను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల మారయ్య, మీసాల యాదగిరి, బీసీసెల్ అధ్యక్షులు విఠల్ యాదవ్, సాయిజన్ శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

పార్టీల కార్యకర్తలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, అక్టోబర్ 16, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్‌లో దాదాపు వంద మంది యువత వేరు వేరు పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరారు. వారందరినీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో మూడవసారి అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత ముఠా జైసింహ, స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, కార్యదర్శి సాయి కృష్ణ, నాయకులు రాంచందర్, విద్యాసాగర్, రాజశేఖర్‌గౌడ్, ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు: కెఎ పాల్

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : తనను సీఎంను చేస్తే సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని స్వర్గంలా మారుస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. బంగారు తెలంగాణ చేస్తానన్న సిఎం కెసిఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయలేని ప్రభుత్వం.. మళ్ళీ ఇప్పుడు మేనిఫెస్టో విడుదల చేసి అన్ని వర్గాల ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలు తనకు మద్దతుగా ఉండాలని కోరారు. సికింద్రాబాద్ తుకారాం గేట్‌లోని మాంగర్ బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభం

నల్లపోచమ్మ గుడి వద్ద పూజలు, మహిళల మంగళహారతుల అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 16 ప్రభాతవార్త : ఈ ఎన్నికల్లోనూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. తెలంగాణ బిఆర్ఎస్ సర్కార్ హ్యాట్రిక్ కొడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సోమవారం రామంతాపూర్ టివీ స్టూడియో వద్దగల నల్లపోచమ్మ గుడి వద్ద ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ మహిళల మంగళహారతుల అనంతరం పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానికులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీ మీదుగా బాపునగర్, ఒవైసీ నగర్, చెన్నారెడ్డినగర్ తదితర బస్తీలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు పెద్ద పీట వేశారని అదే అంశాన్ని ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ వివరించారు. ఈ ప్రచారంలో మహిళల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. మహిళల నుంచి వస్తున్న స్పందన ద్వారా సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ విజయం తప్పకుండా సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంబర్‌పేటలో తాను చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తన గెలుపుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బి.వెంకటరెడ్డి, ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, గెల్వయ్య, బ్రాహ్మచారి పాల్గొన్నారు.

ప్రజలందరికి సమానస్థాయిలో ఆహారం అందాలి

అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.విద్యాసాగర్

నీరు ఆహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త: ప్రజలందరికీ సమానస్థాయిలో ఆహారం అందేలా చర్యలు తీసుకుని అందుకు తగినట్లుగా మంచి వ్యవసాయ విధానాలు ప్రమోట్ చేయాలని జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.విద్యాసాగర్ అన్నారు. ఈమేరకు సోమవారం వరల్డ్‌ఫుడ్ డే సందర్భంగా బంజారాహిల్స్ విరించిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టర్, అవగాహన కార్యక్రమానికి మహిళా వాణిజ్యవేత్త ప్రవీణనాయుడు, ఫుడ్‌టెక్నాలజిస్ట్ డా.మోహన్‌పొలిపాక తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా నీరే జీవితం, నీరే ఆహారం అన్న అంశంపై చర్చించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ విద్యాసాగర్ మాట్లాడుతూ మనం ఆహారం ఉత్పిత్తిలో స్వయం సమృద్ధి సాధించినప్పటికీ దానికి కొనసాగించడం ఎంతో అవసరం అన్నారు. అందుకోసం ప్రజలు, సమాజం ఇరువురూ కలిసి మంచి వ్యవసాయ ఉత్పత్తి విధానాలపై పనిచేయాల్సి ఉందని పిలుపునిచ్చారు. ప్రవీణ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో రోజుకు 6.9 మిలియన్ ప్రజలు ఆకలితో చనిపోతున్నారన్నారు. అయినప్పటికి వినియోగించే ఆహారం 30శాతం వృధాకావడం బాధకలిగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సాయి రవిశంకర్, వైస్ ఛైర్మన్ సత్యనారాయణ, డైటీషియన్ అపర్ణ నెమలికంటి వివిధ కళాశాలల విదాయర్థులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబురాలు

చిక్కడపల్లి, అక్టోబరు 16 ప్రభాతవార్త: రామ్‌నగర్ కాకతీయ స్కూల్స్ అధినేత గోకా నవీన్ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మసంబురాలు అంబరాన్ని అంటాయి. విద్యాసంస్థల అధినేత గోకా నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామరాజు, అడ్మిన్ జ్యోతి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, డివిజన్ పార్టీ నేతలు ముదిగొండమురళీ, ఎర్రంశేఖర్, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి, రజనీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు. విద్యార్థినులు పెద్దసంఖ్యలో చేరుకుని బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రామాయణ్‌మేళా ప్రారంభం

బేగంబజార్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: భారతీయ సంస్కృతి ప్రాశస్త్యాన్ని తెలిపే ఇతిహాసాలు, ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాజస్థాన్ ప్రగతి సమాజ్ అధ్యక్షులు కమల్ నారాయణ అగర్వాల్, మేళా చైర్మన్ గోవింద్ రాఠిలు తెలిపారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజస్థాన్ ప్రగతిసమాజ్, ఎగ్జిబిషన్‌సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో రామాయణ్‌మేళా, గర్బాదాండియా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఘట్టం స్థాపనతో ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలు ఈ నెల 24వ తేది వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి ప్రతినిధులు, సత్యంమార్గం, వి.హన్‌మంత్‌రావు, కోశాధికారి చరణ్‌జిత్‌సింగ్, వినయ్‌కుమార్, మేళా ప్రతినిధులు గిర్‌దర్‌లాల్‌డాగా, సుమి త్‌రాఠి, మనోజ్ జైస్వాల్ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

అమ్మవారి జాగరణలో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్ కుమార్ యాదవ్

బేగంబజార్, అక్టోబర్ 16ప్రభాతవార్త: దేవిశరన్నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలు ఏ వీధి చూసినా ఏవాడ చూసిన అమ్మవారి పాటలు, పూజల కళకళాలాడుతున్నాయి. పరిసర ప్రాంతాలు అధ్మాత్మిక ప్రభావం కనిపిస్తున్నాయి. బేగంబజార్‌లో జరిగిన మాతా జాగరణ పూజ కార్యక్రమంలో గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆశీష్‌కుమార్ యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు.

కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిపై ఫిర్యాదు

మెహిదీపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహ్మాద్ అల్‌హజ్రిపై నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూ

ఖైరతాబాద్‌లో ఇంటింటికి ప్రచారం: పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, అక్టోబరు 16 ప్రభాతవార్త: ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలో బస్తీల, కాలనీలలో 'హాత్ సే హాత్' అంటూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అంటూ గ్యారంటీ పథకాల కరపత్రాలను కార్పొరేటర్ టి.పిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి పంచుతూ విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. హాత్ సే హాత్ యాత్రలో భాగంగా కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ రాష్ట్రానికి రానున్న దృశ్యాస్థానికంగా ప్రజలకు వివరిస్తూ ఇక్కడ నేత రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాత్రను కొనసాగిస్తున్నట్లు విజయారెడ్డి పేర్కొన్నారు. ఆమెకు మహిళలు, యువకులు, బస్తీల, కాలనీల పెద్దలు స్వాగతం పలికారు. సోనియా గాంధీ ప్రజా సంక్షేమం కోసం అందరూ సూబిక్షంగా ఉండేందుకు ముందుచూపుతో సమాలోచిస్తున్నారని విజయారెడ్డి స్పష్టం చేశారు.

సికింద్రాబాద్‌లో బిఆర్ఎస్ ఘన విజయం తధ్యం : లింగాని ప్రసన్న

అడ్డగుట్ట నుంచి బౌద్ధ నగర్‌కు ర్యాలీగా వెళ్తున్న బిఆర్ఎస్ శ్రేణులు, కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, అక్టోబర్ 16 ప్రభాతవార్త: ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ చేపట్టిన పాదయాత్రకు అడ్డగుట్ట నుంచి వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలివ వెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో బిఆర్ఎస్ పార్టికి 3వ సారి ఘన విజయం సాధిస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయడైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, పొన్నాల రాజు, పెండెం మనోహర్, మహ్మద్, రవి, గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో బౌద్ధ నగర్‌కు తరలి వెళ్ళారు.

కంటోన్మెంట్ నుంచి లాస్యకు బీఫాం అందజేసిన సిఎం కేసిఆర్



కంటోన్మెంట్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు సోమవారం సిఎం కేసిఆర్ చేతుల మీదుగ బిఆర్ఎస్ పార్టీ బీ ఫాంను అందజేశారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ సిఎం చేతుల మీదుగా బీఫాం అందజేసినందుకు ముఖ్య మంత్రి కేసిఆర్‌కు అభినందనలు తెలిపారు. కంటోన్మెంట్‌లో బారీ మెజార్టీతో విజయం సాధించాలని సిఎం కేసిఆర్ సూచించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న సతీమణి గీతలు పాల్గొన్నారు.

వివేకానందనగర్ డివిజన్‌లో మార్పు కోసం బిజెపి పాదయాత్ర

పాదయాత్రలో పాల్గొన్న సురభి రవీంద్రరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమం కోరే పార్టికే ప్రజలు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు మార్పు కోసం బిజెపి అనే నినాదంతో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపిని బలపరిచి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్బారావు, నర్సింహారెడ్డి, కుమారచారీ, నరేంద్‌రెడ్డి, ఆర్కెచారి, రవీందర్, ఉదయ్ భాస్కర్, అనిల్, సాయి, ప్రవీణ్, రాములు, అనిల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తాం

లోక్‌జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మినేని వికాస్

సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మినేని వికాస్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌జన శక్తిపార్టీ (రాంవిలాస్) అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఆపార్టీ తెలంగాణ అధ్యక్షులు కొమ్మినేని వికాస్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసామ్యంలో విలువలతో ముందుకు వెళ్తేనే సమాజం వికసించి సామాజిక న్యాయం ఫరిడవిల్లుతుం దన్నారు. ఏళ్లతరబడి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అనేక రాజకీయ పార్టీలు ఎన్నో వాగ్దానాలు చేసినా ఎక్కడి గొంగడి అక్కడే అన్న చందంగా మారి ధనికులు మరింత ధనికులుగా, పేదవారు మరింత పేదరికంలోకి వెళ్తున్నారన్నారు. ఈనేపథ్యంలో బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం రాంవిలాస్ పాశ్వాన్ స్థాపించిన పార్టీని ఆయన కుమారుడు చిరాగ్ పాశ్వాన్ నేతృత్వం వహిస్తున్నారని వికాస్ తెలిపారు. తమపార్టీ ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలతోపాటు ఓసిలలోని చైతన్యవంతులైన పేదలకు అవకాశం కల్పిస్తుందన్నారు పేర్కొన్నారు.

పథకాలు నచ్చడం వల్లే బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 16, ప్రభాతవార్త : ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు ప్రభుత్వ విధి విధానాలు నచ్చడం వల్లే పలువురు బిఆర్ఎస్ పార్టీవైపు చూస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. రోజు రోజుకు కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బాలానగర్ ప్రాంతానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆ పార్టికి గుడ్‌బై చెప్పి సోమవారం గులాబీ గూటికి మాధవరం కృష్ణారావు సమక్షంలో చేరారు. రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుల నితీశ్‌రెడ్డి, తదితరులు కూకట్‌పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధరవం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అహంకారధోరణి వల్లే కాంగ్రెస్ పార్టీ నాశనం అవుతుందని తెలిపారు.

సికింద్రాబాద్‌లో వైఎస్ఆర్‌టీపీ పోటీకి సిద్ధం

సికింద్రాబాద్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నానని వైఎస్ఆర్‌టీపీ నాయకురాలు కెఎస్ శిల్పాచారి తెలిపారు. వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి దరఖాస్తు ఫారంను లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజారిటీతో విషయం సాధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతాఫల్‌మండి, అడ్డగుట్ట అధ్యక్షుడు తీత, పంకటి జైకుమార్, నేతలు శ్యామ్, అభిషేక్ రాజపుత్ర, జోగిసిద్దు, మధు, షేక్ సల్మాన్, పద్మ, మాధవి పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓట్లు వేయాలి: పద్మారావు

పద్మారావు గౌడ్‌కు హారతిపడుతూ ఆహ్వానం పలుకుతున్న మహిళలు

సికింద్రాబాద్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: అభివృద్ధి కార్యాక్రమాల అమలు, సంక్షేమ కార్యాకలాపాల నిర్వహణలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని నిత్యం అగ్ర స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని, రానున్న ఎన్నికల్లో తాము భారీ మెజారిటీ సాధించుకోవడంతో పాటు సీఎం అభ్యర్థిగా కేసీఆర్ హాట్రిక్ సాధించడం తధ్యమని డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారాన్ని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తనకు సెంటిమెంట్ అయిన బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్సిగుట్ట నుంచి సోమవారం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యాకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి పద్మారావు గౌడ్ ఇంటింటికి అభివృద్ధిని చూసి ఓట్లు వేయాల్సిందదిగా కోరారు. పార్సిగుట్ట, సంజీవపురం, అశోక్‌నగర్, మధురానగర్, రాజీవ్‌నగర్, అంబర్‌నగర్ ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ పాదయాత్ర సాగింది. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్‌లు సామలహేమ, సునిత, ప్రసన్నలక్ష్మీ, యువనేతలు కిషోర్‌కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాగ్గేయకారుల రచనలకు నృత్యజిలుగుల నాధమ్

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

సిద్ధనాట్య కళాసమితిని ప్రారంభించిన రమణాచారి, కళాకృష్ణ

నాంపల్లి, అక్టోబరు 16 ప్రభాతవార్త : అద్భుత రచనలతో విరాజిల్లుతున్న ఎంతోమంది ప్రముఖ వాగ్గేయకారుల రచనలకు నృత్యరూపకల్పనతో నాట్యజిలుగులద్ది నేత్రపర్వం కావించడానికి ప్రఖ్యాత కూచిపూడి నాట్యగురువుల బృందం తత్సంకల్పంతో ముందుకువచ్చి హైదరాబాద్‌లో ప్రత్యేకించి సిద్ధ నాట్య కళాసమితి పేరిట కొత్త సంస్థను ఏర్పాటుచేసి వారి శిష్యగణంచే నాధమ్ శీర్షికన నృత్యాభినయంతో ఆయా వాగ్గేయకారులకు నృత్యనీరాజనాలు అర్పించడం శ్లాఘనీయమని నూతన సంస్థ నిర్వాహకులకు ప్రశంసిస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఏర్పాటుచేసి సంస్థ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విశిష్ట అతిథులు జి.వసుంధర, వేమరాజు విజయకుమార్, ప్రముఖ నాట్యగురువులు కళాకృష్ణ, ప్రసన్నరాణి, సంస్థ నృత్యగురువులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి సంస్థను ప్రారంభించారు.

బిఆర్ఎస్‌కు మద్దతు

బిఆర్ఎస్‌కు మద్దతుగా నినాదాలు చేస్తున్న తెలంగాణ సీమాంధ్ర అసోసియేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త: జంట నగరాల్లో నివసిస్తున్న సీమాంధ్రులంతా ఈఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టికి మద్దతిస్తున్నామని తెలంగాణ- సీమాంధ్ర వెల్ఫేర్ అసోసియేషన్ తెలిపింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ ఆర్.ఎర్ రెడ్డి, ప్రతినిధులు అమూల్యా రెడ్డి జమిని చౌదరి, జి.ఎన్ సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడే నాటిని జంటనగరాలతోపాటు ఉమ్మడి రంగారెడ్డి, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో సుమారు 50లక్షల మందికిపైగా సీమాంధ్రులు నివసిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి సిఎంగా కెసిఆర్ పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత టిఆర్ఎస్ పార్టీనుంచి ,రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు లభిస్తున్న ప్రోత్సహప్రోత్భలాలతో జంట నగరాలతో పాటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నివసిస్తున్న సీమాంధ్ర ప్రజలు కెసిఆర్ నాయకత్వానికి ఆకర్షితులయ్యారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకంటే ఇప్పుడు తమకు అధికంగా మద్దతు లభిస్తున్న నేపథ్యంలో తామంతా ఈనిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు సి.బాలకృష్ణ, కామయ్య, జివినాయుడు, సతీష్‌యాదవ్, ఇస్మాయిల్, మల్లికార్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై దాడి

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని రెవిన్యూ అధికారులు సర్వే నెంబర్ 25/1 యాదిరెడ్డిబండలో ప్రభుత్వ స్థలం ఆదివారం సెలవుదినం కావటంతో కబ్జాదారులు బరితెగించారు. 20 గుడిసెలు వేశారన్న విషయం తెలుసుకుని రెవిన్యూ అధికారులు అర్ఐ రేణుక, విఆర్ఏ సుజాత సంఘటనా స్థలానికి చేరుకొని గుడిసెలు తొలగిస్తుండగా భారతమ్మ, సంతోష్ అనే కబ్జాదారులు మరో యువకుడు రెవిన్యూ అధికారులపై దాడి చేశారు. ఇష్టానుసారంగా తిడుతూ దాడి చేశారు. వెంటనే రెవిన్యూ అధికారులు పేట్ బసీరాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రెవిన్యూ అధికారులకు రక్షణ కల్పించి, కబ్జా దారులని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. రెవిన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా

జీడిమెట్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త : ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలతో ముందుకు వెళ్ళాలనే ఆలోచన సూచనల కొరకు 130 డివిజన్ భాగ్యలక్ష్మీ కాలనీ నివాసులు ముఖ్య కార్యకర్తలతో సోమవారం కార్పోరేటర్ హేమలత సురేష్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి, కాలనీ అధ్యక్షుడు, సాగర్‌రెడ్డి, యాదగిరి, ముఖ్య నాయకులు రామ్ మోహన్, కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గాబాయిదేశ్ ముఖ్ మహిళా సభలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ కాలేజ్‌లో బతుకమ్మ ఆడుతకున్న ఉపాధ్యాయులు, టీచర్లు

తార్నాక, అక్టోబర్ 16 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో గల దుర్గాబాయిదేశ్ ముఖ్ మహిళా సభ(ఎఎమ్ఎస్) కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఆధ్వర్యంలో ఎఎంఎస్ అకాడమిక్ క్యాంపస్‌లో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు, విధ్యార్థినులు బతుకమ్మ ఆడిపాడి సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఏటా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. తమ కళాశాలలో వివద ప్రాంతాల నుంచి వచ్చిన విధ్యార్థులు కూడా బతుకమ్మ ఆడిపాడుతారని చెప్పారు. బిన్నత్వంలో ఏకత్వం అని అందరు ఉస్తాహంగా పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలతో పాటు సరస్వతి పూజ, బొమ్మల కొలువు,సౌందర్యలహరి పారాయణ వంటి ఈవెంట్స్ కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గౌర అథితులుగా డా. పద్మ మల్లెల, చైర్మన్ డా. వై.రామ్‌ప్రభ, కార్యదర్శి టివిఎల్‌డి భవాని,ప్రిన్సిపల్ ఉషాజ్యోతిర్మయ్‌తో పాటు పలువురు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, అక్టోబరు 16 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణం గా ఈ నెల 17వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాత బస్తీలోని దూద్‌బౌలి,రామాటాకీస్,కామాటిపుర, బహదూర్‌పుర,ఎస్‌బిఐ బ్యాంక్,హుడా కాలనీ,పాండురంగా నగర్,శివాజీపగన్,సిసిఎండి,సిక్ చావనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ అధికారులు తెలిపారు. కాగా రెహ్మాత్‌నగర్, అన్సారీరోడ్డు, సాలెహిన్‌కాలనీ బస్తీలలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలు నుంచి 2 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.

PUBLIC NOTICE

The General public are hereby informed that my clients **1) R. SHOBHA RANI D/o Late. NOMULA SATYANARAYANA, W/o. Late. R. DATTATREYA,** Aged about 63 years, Occ: Household, R/o H.No.11-1-965/3, Near Jet Cafe, Old Mallepally, Hyderabad-500001. **2) THUNIKI SOWBAGHYA D/o Late. NOMULA SATYANARAYANA, W/o THUNIKI NARSING RAO,** Aged about 62 years, Occ: Household, R/o H.No.5-139/A/1, Mallikarjuna Colony, Road No.3, Old Bowenpally, Tirumalagiri, Hyderabad-Pin 500011. **3) UMA RANI KEERTHI, D/o Late NOMULA SATYANARAYANA, W/o KEERTHI SRINIVAS RAO,** Aged about 54 years, Occ: Household, R/o Flat No.402, 4th Floor, Eternal Shobhanadri, Ashoknagar, Hyderabad-Pin 500020, are the daughters and Legal heirs of Late. Nomula Satyanarayana who died intestate on dated 05.06.2006, leaving behind my clients and Nomula Venu Gopal, Nomula Hari Gopal and Nomula Madan Gopal as his Legal heirs and Successors for his estate. Late. Satyanarayana during his liftetime along with his brother Nomula Yadaiah had purchased the house property i.e. all the residential house bearing H.No. 11-1-965/3, (Old House No. 11-1-965/1) consisting of ground and first floor, admeasuring to an extent of 313 Sq.yards, Plot bearing No.3, Ward No.11, Block No.1, which is situated at Mohalla Qadeem (Old) Mallepally, Hyderabad and is **Bounded by: North:** House of H.No.11-1-965/2, **South:** House of H.No.11-1-965/9 & 10, **East:** Road, **West:** Neighbour's Property. My clients further state that N. Venu Gopal and others without any valid right or title over the said property are trying to alienate the above said joint family property to others with the help of some fabricated and sham documents, as such my clients are informing to the General public herein not to enter into any Sale transaction with the above said persons in respect of the above mentioned property. In case if any person or persons enter into any such transaction the same will be treated as Null and Void and not binding on my clients. Further my clients are taking necessary legal steps to get their share in the above mentioned property, after this Public Notice also if any persons enters into any Sale Transaction on the above proeprty than he alone will be held responsible for the cause and consequences arising thereof, hence this Public Notice.

Sd/- C. NAGARAMANJULU
R. SUMANTH
Advocate
H.No.7-134/29, Sri Sai Krishna Colony, Near Balaji Function Hall, Patel Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District-39.
Ph: 9949018162

కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు

నూతన కార్యకర్తలకు కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సోమవారం ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో సీనియర్ నాయకులు సాయిబాబా, నయీమ్, మామ్మి ఆధ్వర్యంలో కిశోర్ యాదవ్, దుర్గప్రసాద్, సాయికుమార్, కురుమూర్తి, ఫజల్, షోయబ్, వెంకటేష్ యాదవ్‌లు సుమారు 200మంది పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్ఎస్ కార్యకలకు ఎటువంటి కష్టం వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రసీద్‌బేగ్, పర్శ శ్రీనివాస్, ముసాఖాన్, గోవర్ధన్‌రెడ్డి, ఇ బ్రహీం, అబేద్, మసూద్, నగేష్, దిలీప్, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్, చిన్న చౌదరి, మహేష్, తెలంగాణ సాయి, జునైద్, నారాయణ పాల్గొన్నారు.

బీ ఫామ్ అందుకుంటున్న ఎమ్మెల్యే.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి బీ ఫామ్ అందుకున్నారు.

కార్యకర్తల సమిష్టి కృషితో విజయం సాధిస్తా

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేస్తే ఖైరతాబాద్ ఎమ్మల్యేగా లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరాను మెనిఫెస్టోలో పొందుపరిచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని, దేశ చరిత్రలోనే ప్రథమమన్నారు. సోమాజిగూడలోని టోపాస్ ఆవరణలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. భారత రాష్ట్ర సమితి నాయకులు మనం శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యతగా వ్యవహరించిన కార్యక్రమంలో దానం నాగేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తనను ఖైరతాబాద్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. నియోజకవర్గ ప్రజానీకానికి నిరంతరం అందుబాటులో ఉంటానని, కార్యకర్తల పట్ల బాధ్యతగా మేలుగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న, శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు షేక్ అహ్మద్‌క, నాగరాజు, రజని, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బీ ఫామ్ అందుకున్న దానం నాగేందర్.. ఖైరతాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్యమంత్రి కెసిఆర్ చేతల మీదుగా సోమవారం ప్రగతి భవన్‌లో బీ ఫామ్ అందుకున్నారు. అంతకుముందు సోమాజీగూడ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న దానం నాగేందర్ నేరుగా ప్రగతి భవన్‌కు వెళ్ళి బీ ఫామ్‌ను అందుకొని కెసిఆర్ ఆశాస్సులను తీసుకున్నారు. దీంతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, దానం అనుచరులు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈసారి కూడా దానం ఎమ్మెల్యేగా విజయం సాధించి డబుల్ హ్యాట్రిక్ కొడతారని కార్యకర్తలు పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్‌లో బిజెపి మహిళా మోర్చా సమావేశం

సమావేశంలో పాల్గొన్న జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి మహిళా మోర్చా సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ బిజెపి నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిజెపి జూబ్లీహిల్స్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కట్రాజ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 200మంది మహిళలు వివిధ డివిజన్ల నుండి హాజరైన సమావేశంలో జూటూరు కీర్తిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో చట్ట సభలలో 33శాతం రిజర్వేషన్‌తో మహిళలు ముందుకు సాగడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరూ ఎన్నికలలో బేషరుతుగా బిజెపి పార్టికి అండగా ఉంటామని శపథం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు తాము కృషి చేస్తామని హామి ఇచ్చారు.

దుర్గామాత పూజకు ప్రత్యేక పూజలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

తార్నాక, అక్టోబర్ 16 ప్రభాతవార్త: దసరా నవరాత్రి ఉత్సవాల్లో బ,నాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని లాలాపేట్ వినోభానగర్, విజయపురి కాలనీ తధితర ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారిని మాజీ మేయర్ బండకార్తిక రెడ్డి దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు కార్తికరెడ్డితో పాటు బీజేపీ నాయకులు బండ చంద్రారెడ్డిలను ఘనంగా సత్కరించారు.

**IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT,

ఢిల్లీ, బెంగళూరు నేతలకు తెలంగాణ కాంగ్రెస్ గులాములు

బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగిపోతోంది : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనతో ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగిపోతుందని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేటలోని మినర్వా హోటల్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రకటించిన పథకాలు అర్హులైన పేదలందరికీ అందాలని రూపకల్పన చేశారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలలో ఒక్కహామీ కూడా నెరవేర్చడం లేదన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరించారని అభ్యర్థులను కూడా ప్రకటించలేని దుర్భర పరిస్థితిలో పార్టీ ఉందన్నారు. పీసీసీ అధ్యక్షుడు టిక్కెట్లు అమ్ముకుంటున్నారని ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారని అన్నారు. పాత పద్ధతి, పాత సంస్కృతితో తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ తాకట్టు పెట్టి డీకే.శివ కుమార్, సిద్ధరామయ్యలకు తమ పరిస్థితిని కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్ చలవతో 9సంవత్సరాలలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో అన్నపూర్ణ పథకం కింద సన్నబియ్యం, తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి ఐదు లక్షల బీమా, ఆసరా పెన్షన్ రూ.5116, దివ్యాంగుల పెన్షన్ రూ.6116వేలు, రైతుబంధు రూ.16వేలు, సౌభాగ్యలక్ష్మిపథకం రూ.3వేలు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రూ.400, కేసీఆర్ ఆరోగ్యరక్ష రూ.15 లక్షలు, పేదలకు ఇండ్ల స్థలాలు, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ పాఠశాల, మహిళ సమాఖ్యలకు సొంత భవనాలు, అనాథ పిల్లలకు ప్రత్యేక పాలసీ, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత తదితర పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో తనకు టికెట్ ప్రకటించిన అనంతరం మొదటి విడత ప్రచార కార్యక్రమం ముగిసిందని, 2వ విడత ప్రచారం ప్రారంభమవుతుందని, ఎల్బీనగర్లో తాను చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి ప్రజలు మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తారని అన్నారు. ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో ప్రతిపక్షాలకు అభ్యర్థులే లేరన్నారు. కెసిఆర్ 9 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధితో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయడానికి భయపడుతున్నారని అన్నారు. ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకుని 90కి పైగా స్థానాలు రాష్ట్రంలో గెలిపించడానికి ప్రజలు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చెరుకు సంగీతప్రశాంత్‌గౌడ్, జిన్నారం విట్టల్‌రెడ్డి, భవాని ప్రవీణ్‌కుమార్, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, జీవి. సాగర్‌రెడ్డి, కొప్పుల విటల్‌రెడ్డి, సామ తిరుమల రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, పద్మనాయక్, గజ్జల మధుసూదన్‌రెడ్డి, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, త్రివేది పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు

శ్రీ మహేశ్వరిదేవిగా అలంకరణలో కట్టమైసమ్మ అమ్మవారు

రామంతాపూర్, అక్టోబరు 16 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయం దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయంలో ఈ నెల 15 నుంచి 23 వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటి అధ్యక్షుడు బండారు వెంకట్రావ్ తెలిపారు. ప్రతి రోజు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరణ చేస్తామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారిని శ్రీ మహేశ్వరి దేవిగా అలంకరించారు. ఈనెల 17న శ్రీ కామధేనువుదేవిగా, 18న శ్రీ మహాలక్ష్మి దేవిగా, 19న శ్రీ లలితా త్రిపురా సుందరిదేవిగా, 20న శ్రీ సరస్వతిదేవిగా, 21 శ్రీ అన్నపూర్ణదేవిగా, 22న శ్రీ దుర్గాదేవిగా, ఈనెల 23న శ్రీ మహిషాసురమర్థిని దేవిగా, అదే రోజు శ్రీ రాజరాజేశ్వరిదేవిగా అలంకణ ఉంటుందని తెలిపారు. అనంతరం శమీ పూజ ఉంటుందని, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై పూజలు నిర్వహించారు.

ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి



సమావేశంలో పాల్గొన్న ఎంపి సదానంద్ సేతే, సురేందర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త: ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి గోవా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు సదానంద్ సేతే పేర్కొన్నారు. భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అధ్యక్షతన మూసారాంబాగ్ ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌లను బలోపేతం చేస్తే గెలుపు సాధ్యమవుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేసి, ప్రతి ఓటర్‌ను కలిసి బిజెపికి ఓటు వేయించాలని సూచించారు. అనంతరం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి, కొత్తకాపు అరుణ, నాయకులు సందడి సురేందర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు రవీందర్‌రెడ్డి, సుభాష్‌చందర్ జీ, నర్సింహ్మ, యాదగిరి, కోళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాం: మంత్రి సబిత

ఎల్.బి.నగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: మహేశ్వర నియోజకవర్గం అభివృద్ధి చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని మరోసారి బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని మంత్రి సబితాఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితదయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేటలో పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అనేక ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యను అదిగమించడంలో భాగంగా అనేక స్కై ఓవర్లు, ఫ్లైఓవర్ల నిర్మాణాలను చేపట్టామన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని రూ.1200 కోట్ల వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామన్నారు. మహేశ్వరంలో బిఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారుపల్లి దయాకర్ రెడ్డి, రిషీ, రాఘవేందర్ గుప్తా, రణధీర్ రెడ్డి, అంకిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న శంకర్‌ముదిరాజ్ తదదితరులు

మలక్‌పేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త: ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలుగా నిలుస్తాయని పోచమ్మ దేవాలయ ప్రతినిధి పిటి శంకర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాంగా మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. అదే విధంగా పూజా కార్యక్రమాలను టి.శ్రీధర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఆలయ ప్రతినిధులు పిటి.శంకర్‌ముదిరాజ్, చౌకి సురేష్‌కుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ముక్కోటి శ్రీనివాస్, నరేందర్‌ముదిరాజ్, చౌకి రవికుమార్, కొత్త శ్రీనివాస్‌గౌడ్, రాజు, ప్రవీణ్‌కుమార్, వినయ్‌కుమార్ తదితరులు పూజలు నిర్వహించారు.

హరిహరక్షేత్రంలో... పల్టాన్‌లోని శ్రీ హరిహరక్షేత్రంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ ఛైర్మన్ సూగూరు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు. ప్రతి రోజు అమ్మవారికి పూజలు, అనంతరం మహా హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాసుల చంద్రశేఖరశర్మ, శ్రీనివాసాచారు ్యలు, ఇఓ మార్తాండరావు, సభ్యులు శ్రీహరి, రేణుఅగర్వాల్, పారిజాతారెడ్డి, సత్యేందర్, విజయ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ చైర్మన్ భూమేశ్వర్

బాల త్రిపుర సందరిదేవి అలంకారంలో అమ్మవారు

సైదాబాద్,అక్టోబరు 16 ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సైదాబాద్ డివిజన్ జీవన జ్యోతి సంఘం శ్రీ జయదుర్గా మాత దేవాలయం వద్ద ప్రతి రోజు సాయంత్రం అన్నదానం నిర్వహిస్తున్నారు. సోమవార ం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ కొరుడు భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాతా మైదానంలో.... దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాతా మైదానంలో కొలువుదీరిన శ్రీ విజయ దుర్గమాత బాల త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మిర్యాల అశోక్ కుమార్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ జి.వి.రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు బద్దం సమరసింహారెడ్డి, అర్ధం సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట శ్రీ ప్రసన్న మహాకాళి అమ్మవారికి మధుయాష్కి పూజలు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: కొత్తపేట శ్రీ ప్రసన్న మహాకాళి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ పిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ లోక్‌సభ సభ్యులు మధు యాష్కిగౌడ్ పాల్గొని బాలా త్రిపుర సుందరీదేవిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన ప్రసన్నమహాకాళి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గౌడ సంఘాల జేఏసీ ముఖ్యసలహాదారులు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల కిషోర్‌గౌడ్, ఫణిగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌కృష్ణారెడ్డి, ఆలయ సభ్యులు వజీర్ ప్రకాష్‌గౌడ్, వజీర్ జైహింద్ గౌడ్, వాసుగుప్తా, మాణిక్‌ప్రబు, కృష్ణమూర్తి, నవీన్ పెరిక పాల్గొన్నారు.

అల్మాస్‌గూడలో దుర్గామాతకు మంత్రి సబితమ్మ ప్రత్యేక పూజలు

సరూర్‌నగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: శ్రీ దేవీ శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా బాలాపూర్ మండలంలోని అల్మాస్‌గూడలో ప్రతిష్టించిన దుర్గామాతకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత మండపాన్ని సందర్శించిన ఆమె అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లోని శ్రీ మహాకాళి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు

రామంతాపూర్, అక్టోబరు 16 ప్రభాతవార్త : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్‌లోని శ్రీ మహాకాళి ఆలయంలో దసరా నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయంలో ఈనెల 15వ తేది నుంచి 23 వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటినేతలు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ కమిటి నేత సుర్వి భీష్మగౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి పూజలు చేశారు. 17వ తేదిన శ్రీ అన్నపూర్ణదేవిగా, 18వ తేదిన శ్రీ గాయత్రి దేవిగా, ఈనెల 19వ తేదిన శ్రీ లలిత త్రిపుర సుందరిదేవిగా, 20వ తేదిన శ్రీ మహాసరస్వతిదేవిగా, 21న శ్రీ మహాలక్ష్మిదేవిగా, ఈనెల 22న శ్రీ మహా దుర్గాదేవిగా, ఈనెల 23న శ్రీ మహిశాసుర మర్థినిగా, ఈనెల 23న శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అలంకరిస్తామని తెలిపారు. అదేరోజు సాయంత్రం శమి పూజ, పల్లకీ సేవ ఉంటుందని తెలిపారు. ఆలయ కమిటి నేతలు సుర్వి భీష్మగౌడ్, దీకొండ శ్రీనివాస్, రేవు కృష్ణయ్య, సర్వ బాబుయాదవ్, సురేందర్‌రెడ్డి, సముద్రాల నాగేందర్ తదితరులు ప్రత్యేక పూజలలో పాల్గొంటున్నారని తెలిపారు. భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

ఉప్పల్ అసెంబ్లీ వైఎస్ఆర్‌టిపి టిక్కెట్ ఇవ్వాలని కల్పన గాయత్రి దరఖాస్తు

ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్‌టిపి అభ్యర్థిగా తనకు టిక్కెట్ కేటాయించాలని పార్టీ మహిళా కోఆర్డినేటర్ కల్పన గాయత్రి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం పార్టీ అధినేతకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్‌టిపి స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నానని, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిర్వహించిన ప్రజా ప్రస్థానంలో సహితం తోడుగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి,నీలం రమేష్, ముస్తాపా, లత, సీత, నందిని, డానియేట్, గంగాధర్, భాస్కర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న రాజీనామాలు

విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో రాజీనామాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశించి భంగపడ్డ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆదివారం రాజీనామా చేయగా, సోమవారం టిపిసిసి కార్యదర్శి పూడూరి జితేందర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డితోపాటు, పి.జితేందర్‌రెడ్డి, మేడల మల్లికార్జున్‌గౌడ్, మైనార్టీసెల్ నేత అశు, సంజయ్‌జైన్, కరిపే సంతోష్, యంజాల అభినయ్ రెడ్డి, పోలేపాక అంజయ్య, అబ్దుల్ ముజీబ్, బొల్లు వెంకట్, సాయిబాబా, జహీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి నియంత పోకడతో వ్యవహరిస్తున్నారని, డబ్బులు ఇచ్చిన వారికి, గులామ్‌గిరి చేసిన వారికి పార్టీ టిక్కెట్లు కేటాయించారని, గత 20 యేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశామని, పార్టీలో సీనియర్లకు గుర్తింపు లేదన్నారు. భూకబ్జాలు, రాజకీయ దందాలు చేసిన వారిని ప్రోత్సహించారని, ఉప్పల్‌చౌరస్తాలో ఒక అపార్ట్‌మెంట్ నిర్మాణం విషయంలో రేవంత్‌రెడ్డి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీతో భూదందాలు, పైరవీలు చేసిన వారికే పదవులు ఇస్తున్నారని, రేవంత్‌రెడ్డి అక్రమాలపై పోరాటం చేస్తామని, కాంగ్రెస్ పార్టీని ఓడించి తీరుతామని వారు శపదం చేశారు. అనంతరం పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు ఉప్పల్ వైఎస్ఆర్ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో బతుకమ్మ సంబరాలు

మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో, బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం యంపీ దియేటర్‌లో ఇందిరా పరాశరణ్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వినాయక కౌతం, వందనం గణేశా, జతిస్వరం, నమశ్శివాయతేయ్, తైలోక్య పాలని నృత్య రూపకం ఆహూతులను ఎంతో ఆకట్టుకుంది. గత మూడు రోజులుగా శిల్పారామంలో బతుకమ్మ సంబరాలు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు పాల్గొనవచ్చని తెలిపారు.

సిఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలి : ఉప్పల



పూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తదితరులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు హ్యాట్రిక్ సాధించాలని రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. కొత్తపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గ్రేటర్ వైశ్యయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ వైభవ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించగా నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 సంవత్సరాల కాలంలో కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో తెలంగాణను దేశంలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి నాగరాజుస్వామి, శ్రీకాంత్ శేరి, పెద్ది కార్తీక్‌కుమార్, వెంకటేష్ పోల తదితరులు పాల్గొన్నారు.

ఊర పోచమ్మ ఆలయంలో బ్రహ్మోత్సవాలు

ఉప్పల్, అక్టోబరు 16 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని శ్రీ ఊరపోచమ్మ ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భగా భూనీళా సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆలయంలో ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఆలయంలో ఈ నెల 15 నుంచి 23 వరకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సోమవారం అమ్మవారిని మహేశ్వరిదేవిగా అలంకరించి పూజలు చేశారు. ఈనెల 17న శ్రీ కామదేనువుగా, 18న అన్నపూర్ణదేవిగా, 19న శ్రీ లలితాదేవి, గా 20న శ్రీ సరస్వతిదేవిగా, 21న శ్రీ మహాలక్ష్మిదేవిగా, 22న శ్రీదుర్గాదేవిగా, 23న శ్రీ మహిషాసుర మర్థినిదేవిగా అలకరిస్తామని తెలిపారు. అదే విధంగా ఆలయంలో సోమవారం సుదర్శన హోమం, సుందరకాండ హోమం, సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సుమన్‌రావు, సంజయ్‌పటేల్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో 6 గ్యారంటీ కార్డులపై ప్రచారం

ప్రజలను కలిసి ఆరు గ్యారంటీలపై ప్రచారం చేస్తున్న చిగిరింత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ పాత గ్రామంలో సోమవారం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించిన ఆయన ప్రజలను కలిసి ఇటీవల సోనియా ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గట్టు బాలకృష్ణ, విజయ్, సామ వరుణ్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం : మంత్రి సబితారెడ్డి

సబితారెడ్డిని గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలుపుతున్న మహిళలు

సరూర్‌నగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేది ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ అభ్యర్థి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్‌లలో గుదిబండగా మారిన గ్రీన్ జోన్ తొలగింపజేసినందుకు కృతజ్ఞతాపూర్వకంగా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో అల్మాస్‌గూడ చప్పిడి అడవిరెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్ జోన్ బాధిత కాలనీలకు చెందిన మహిళలు సబితారెడ్డిని గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఆత్మీయ సమ్మేళనంలో సబితారెడ్డి మాట్లాడుతూ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో పరిష్కరించే గొప్ప నాయకుడు సిఎం కెసిఆర్ అని ఆమె అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలను బాధ్యతగా తీర్చడం జరిగిందని ఆమె వెల్లడించారు. గ్రీన్ జోన్ సమస్యను పరిష్కరించడానికి సహకరించిన సిఎంకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మేళనంలో కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి సంరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ రామిడి తూఫాన్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కుంచె నాగేందర్‌గౌడ్, మల్గారి శ్రీపాల్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

శ్రీవారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా పూజలు నిర్వహిస్తున్న పండితులు

వనస్థలిపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వస్వామి ఆలయంలో శ్రీ వారి బ్రహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం స్వామివారికి సుప్రభాత సేవ, తిరువారాధ